

# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

గురువారం | 28 | మార్చి | 2024 పేజీలు: 7

## తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దు

ఎన్నికల నియమావళి అమలులో ప్రజలు, మీడియా సహకరించాలి

సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

7



# అన్ని చెక్ పోస్టుల్లో ముమ్మర తనిఖీలు



స్ట్రాంగ్ రూమ్‌లో సీజింగ్ నగదు, బంగారం, వెండి ఇతర వస్తువులు

బాధితులకు రసీదు అందించాలి

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 27(ప్రజాజ్యోతి):లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని చెక్ పోస్ట్ లలో నిఘా పెంచామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. ఎఫ్.ఎస్.టి, అలాగే ఎస్ ఎస్ టి,పోలీస్,ఎక్సైజ్ టీములు నిరంతరం ముమ్మర తనిఖీలు చేస్తున్నాయని తెలిపారు.తనిఖిలలో స్వాధీనం చేసుకున్న నగదు,బంగారం,వెండి ఇతర సామగ్రి ని కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పరిచి తదుపరి కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ సెల్ నుండి బాధితులు ఆధారాలు చూపితే తిరిగి అందచేయడం జరుగుతుం దని తెలిపారు.అదేవిదంగా స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి ఇతర వస్తులకు తప్పకుండా రసీదు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.బుధవారం వరకు స్వాధీనం చేసుకున్న నగదు రూ.85.18 లక్షల రూపాయలు, 4437 లీటర్ల మద్యం విలువ రూ.69 లక్షలతో పాటు బంగారం,ఇతర వస్తువుల విలువ రూ.23.32 లక్షలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని నేటి వరకు వాటి విలువ రూ.177.62 లక్షలు ఉంటుందని తెలిపారు. పట్టుబడిన నగదు,బంగారం అలాగే ఇతర వస్తువులు సంబంధిత బాధితులు ఆధారాలు అందచేస్తే పరిశీలన తదుపరి అందచేస్తామని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## యసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధం

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నల్లగొండ మార్చి 27(ప్రజాజ్యోతి): ప్రతినిధి : 2023-24 యాసంగి దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. ఈనెల 28 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 2023- 24 యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై బుధవారం ఆయన జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని ఉదయాదిత్య భవన్లో ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ధాన్యం కొనుగోలులో గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ధాన్యం సగటు నాణ్యతా ప్రమాణాల ప్రకారం తేమ, తాలుశాతం సరిగా ఉండేలా చూసుకోవాలని, ఈ విషయం పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతుల ద్వారానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మధ్య దళారుల ప్రమేయం ఉండరాదని, అంతర్ రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ నిరంతరం తనిఖీలు ఉంటాయని తెలిపారు. నిర్వాహకులు ఒకవేళ బయటి రాష్ట్రం నుండి వచ్చే ధాన్యాన్ని కొనుగోలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని

..మిగతా 2లో




2

## డాక్టర్ల వైఖరికి నిరసనగా జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ

జాతీయ రహదారిపై విషాన్ని చిమ్ముతున్న

# కోనో కార్పస్ కిల్లర్ చెట్లు!

కోనో కార్పస్ చెట్ల పడగ నీడలో చిరు వ్యాపారులు, ప్రయాణికులు..

100లో 10 మందికి ఊపిరి ఆందటంలే..

ఈచెట్లతో శ్వాసకోశ.. చర్మవ్యాధులు



2



# డాక్టర్‌ల వైఖరికి నిరసనగా జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ

**సూర్యాపేటలో కదం తొక్కిన కలం వీరులు.**

**జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు,బహిరంగ క్షమాపణ చెప్పాలి.**

**జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత కు వినతి పత్రం అందించిన జర్నలిస్టులు.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 27(ప్రజాజ్యోతి):సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని,అలాంటి జర్నలిస్టులను అసభ్య పదజాలంతో దూషించడం తగదని పలు జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు.జర్నలిస్టులను కించపరిచేలా (ఐఎంఏ) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సోషల్ పేరుతో సోషల్ మీడియాలో ప్రెస్ నోట్ రిలీజ్ చేయడాన్ని నిరసిస్తూ సూర్యాపేట జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణం లోని వాణిజ్య భవన్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మధుబాబు హాస్పిటల్ పై తనిఖీలు నిర్వహించగా తమ బాధ్యతగా ఆయా పత్రికలు,టీవీ చానల్స్ వార్తను కవర్ చేశాయని,మరుసటి రోజు ఐఎంఏ పేరుతో సోషల్ మీడియాలో మీడియాను నల్ల గొర్రెలతో పోల్చడంతో పాటు మీడియా పై తస్మాత్ జాగ్రత్త అంటూ బెదిరింపు ధోరణితో ప్రకటన వెలువరించడం ఎంత

వరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.సమాజానికి ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న జర్నలిస్టులను,వారి వృత్తిని ఎద్దేవా చేస్తూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.కొందరు డాక్టర్లు ధనార్జనే ద్యేయంగా పెట్టుకొని పేద ప్రజల రక్తాన్ని జలగల్లాగా తాగుతున్నారని ఆరోపించారు.అలాంటి హాస్పిటల్ లపై పరిశోధనాత్మక వార్తలు రాస్తుంటే రాసే వారిపై నల్ల గొర్రెలతో పోల్చి భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని,డాక్టర్లు విలేకరులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.అక్రమ సంపాదనే ద్యేయంగా పనిచేస్తున్న కొందరు డాక్టర్లు కావాలనే జర్నలిస్టులను బెదిరించాలనే ధోరణితో,ఐఎంఏ పేరుతో ప్రకటనలు చేయడం దిక్కుమాలిన చర్యగా అభివర్ణించారు.నల్ల గొర్రెలుగా పోల్చిన ఈ జర్నలిస్టులే నల్ల సంపాదనను నల్ల రేసు కుక్కల వల్లే పసిగట్టి పరిశోధనాత్మక వార్తలు రాసి మీ అక్రమాల బండారాన్ని,బాగోతాన్ని ప్రజలకు తెలియజేస్తామని వివరించారు.కొందరు వైద్యులు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం అక్రమ సంపాదన ధ్యేయంగా పెట్టుకొని పేద ప్రజల నుండి నానా రకాలుగా ఫీజులు,టెస్టుల రూపంలో దండుకుంటున్నారని అన్నారు.ఇలాంటి వార్తలను ప్రచురించిన వార్తాపత్రికలపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్న డాక్టర్లపై జిల్లా కలెక్టర్,వైద్య అధికారుల బృందం తనిఖీలు చేపట్టి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న హాస్పిటల్ లపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాబోయే రోజుల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న పలు ప్రవేట్ హాస్పిటల్ పై కార్య చరణ త్వరలో ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో వజ్జె వీరయ్య యాదవ్,చలసాని శ్రీనివాస్,నాయిని శ్రీనివాసరావు,ఐతగాని రాంబాబు గౌడ్,బంటు కృష్ణ, కందుకూరి యాదగిరి,చల్లా చంద్రశేఖర్,బుక్క రాంబాబు,గునగంటి సురేష్,యల్క సైదులు, ఊట్కూరి రవీందర్, రాపర్తి మహేష్,బందు శ్రీధర్,రూపా శ్రీనివాస్, సైదిరెడ్డి, ప్రవీణ్,శ్యామ్,రవి,శిగ సురేష్ గౌడ్,నాగేందర్, యాకయ్య,దోసపాటి అజయ్ గౌడ్,సైదులు గౌడ్,మల్లేష్,రామకృష్ణ, అశోక్, సతీష్,ఉయ్యాల నరసయ్య,సుమన్,నరేష్,వెంకటేష్,చారి,రాంబాబు,శ్రావణ్,రమేష్,వెంకన్న,జహీర్,పాష,బాలు,ప్రభు జర్నలిస్టుల ఐక్య కార్యచరణ సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి...



హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు సందర్భంలో ఏవైనా సమస్యలు వస్తే స్థానిక తహసిల్దార్, ఆర్డీవోలు పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్- ఏ ధాన్యానికి 2203/- రూపాయల మద్దతు ధరను, సాధారణ రకానికి 2183/- మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ మద్దతు ధరల పట్టికలతో కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. లోక సభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ప్రజా ప్రతినిధులు ఎవరు ప్రారంభించకూడదని అలాగే ప్రారంభంలో ప్రజా ప్రతినిధులెవరు పాల్గొనకూడదని స్పష్టం చేశారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి రాజకీయపరమై ఫ్లెక్సీలు ఉండకూడదని, ఈ విషయంలో నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని, లేనట్లయితే ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో పౌరసరఫరాలు, డిఆర్డిఏ, వ్యవసాయ, జిల్లా కో-ఆపరేటివ్ , మార్కెటింగ్, తూనికలు కొలతలు, ట్రాన్స్పోర్ట్ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, డిఆర్డిఏ నాగిరెడ్డి, డి సి ఓ కరుణాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా తూనికలు కొలతలు అధికారి రామకృష్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై విషాన్ని చిమ్ముతున్న

# కోనో కార్పస్ కిల్లర్ చెట్లు....!

**కోనో కార్పస్ చెట్ల పడగ నీడలో చిరు వ్యాపారులు, ప్రయాణికులు..**

**100లో 10 మందికి ఊపిరి ఆందటంలే..**

**ఈచెట్లతో శ్వాసకోశ..చర్మవ్యాధులు.**

నిడమనూరు,మార్చి 27(ప్రజాజ్యోతి): జాతీయ రహదారుల వెంట,కోనోకార్పస్ చెట్లు పర్యావరణ, ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందని వృక్ష, పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా కోనోకార్పస్ మొక్కల పట్ల వ్యతిరేకత ప్రారంభమైంది. 167జాతీయ రహదారుల వెంట పచ్చదనం మాటన విషయాన్ని చిమ్ముతూ ప్రజలకు,పక్షులకు, జంతువులకు కోనోకార్పస్ చెట్లు హాని కలిగిస్తున్నాయి.పక్షులు వీటి పండ్లను కూడా తినవు. తులసివనంలో గంజాయి మొక్కలా పెరుగుతూ ,విషాన్ని చిమ్ముతూ కోనోకార్పస్ చెట్లు మానవాళికి హాని కలిగిస్తున్నాయి.వాటి మధ్యనే మనం జీవనం సాగిస్తున్నాం.నేడు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా జాతీయ రహదారుల వెంట కోనోకార్పస్ చెట్లు దర్శనమిస్తున్నాయి.ఇవి అత్యంత విషపూరితమైన చెట్లు అని పశుపక్షాదులకు తప్ప మనలో ఎంతమందికి తెలుసు. కోనోకార్పస్ చెట్లు త్వరగా పెరిగే స్వభావాన్ని కలిగి ఉండి మానవాళి మనుగడకు, పర్యావరణానికి హాని కలిగిస్తూ మనిషి ఆయుష్షును హరించి వేస్తున్నాయి.ఇదే విషయాన్ని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. వీటిని అనేక దేశాల్లో నిషేధిత వృక్ష జాబితాలోకి చేర్చాయి.మన పక్కన ఉన్న ఇతర రాష్ట్రాల్లో కూడా నిషేధించడానికి చర్యలు తీసుకుంటున్నాయి.మన జాతీయ రహదారుల వెంట రోడ్ల మధ్యలోని డివైడర్లపై విస్తారంగా కోనోకార్పస్ చెట్లను ప్రభుత్వం హారితహారంలో భాగంగా వీటిని పెంచారు. ప్రైవేటు వ్యక్తులు కూడా వెంచర్లలో విచ్చలవిడిగా సరైన అవగాహనా లేక ఈ చెట్లను పెంచుతున్నారు.ఈచెట్లు చూడ్డానికి పచ్చగా,అందంగా ఉంటాయి కానీ, చాలామంది ఇది విషపు చెట్టు అని తెలియక త్వరగా పెరుగుతుందని మేకలు,పశువులు వీటిని తినవని,పక్షులు వాలవని అనుకొని వీటిని ప్రజలు పెంచుతున్నారు.కానీ ఇవి విషపు చెట్లని నోరులేని మూగజీవాలకు తెలిసినంతగా మనిషికి తెలియకపోవడం ఆశ్చర్యమే.వాహనాల కాలుష్యం,చుట్టూ కంపెనీల నుంచి వచ్చే దుర్వాసన,




వీటితో నిత్యం ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతుంటే,దీనికి తోడు ఇప్పుడు జాతీయ రహదారిపక్కన ఉన్న కోనోకార్పస్ కిల్లర్ చెట్లు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

**-100లో10 మందికి ఉపిరిఆడటంలే....**

ఇటీవల ఎన్సీడీ సంస్థ చేసిన సర్వేలో 100 లో 10 మంది శ్వాసకోశకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారని తేలింది..3.41 లక్షల మంది మధుమేహ బాధితులున్నట్లు గుర్తించారు.శ్వాస, గొంతు,జలుబు,జ్వరం వంటి లక్షణాలతో 6.50 లక్షల భాదపడుతున్నట్లు ఉమ్మడిజిల్లా వైద్యాధికారులు అంచనా వేస్తున్నారు.

**రోగాలకు కారణభూతంగా కోనో కార్పస్ చెట్లు...**

ప్రస్తుతం ఈచెట్లు దేశాలను సైతం భయపెడుతున్నాయి.ఈ మొక్కను సీతాకోకచిలుకలు సైతం చీదరించుకుంటాయి.గల్ఫ్ దేశాల్లోనూ, అమెరికాలోని టెక్సాస్ వంటిచోట్ల ఈ మొక్కలు నాటితే ఆయాదేశాలు కఠినచర్యలు తీసుకుంటున్నాయి.ఈ మొక్కలవేర్లు భూమిలో 80 మీటర్ల లోతు వరకు వెళ్లి భూగర్భ జలాలను లాగేస్తాయి.

కోనోకార్పస్ చెట్ల నుండి వచ్చే పూలలోని పుప్పొడి వల్ల శ్వాసకోశ ఇబ్బందులు, చర్మవ్యాధులు వస్తాయని పరిశోధకులు తెలుపుతున్నారు. ఈ చెట్లు ఏపుగా పెరిగితే భూగర్భ జలాలు కూడా తగ్గుతాయని, భూగర్భంలోని తాగునీరు కూడా విషపూరితంగా మారుతుందని పరిశోధకులు తెలుపుతున్నారు. వెంచర్లలో, ఇండ్లలో వీటిని పెంచకపోవడమే మంచిదని పరిశోధకులు తెలుపుతున్నారు.ఈ మొక్కలతో ఉపయోగం లేకపోగా అనేక దుష్ప్రభావాలు మానవాళిపై చూపిస్తాయని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. మున్సిపాలిటీ,నియోజకవర్గలతోపాటు,మండలాల్లో, గ్రామాలలో కూడా వీటిని సుందరీకరణకు వినియోగిస్తూ ప్రజలు ప్రాణాలు మీదికి తెచ్చుకుంటున్నారని మనలో చాలామందికి తెలియదు. ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపిస్తున్న కోనోకార్పస్ చెట్లను జాతీయ రహదారుల వెంట తొలగించి, వాటి స్థానంలో కానుగ చెట్లు పెంచాలని ప్రజలు కోరుతున్నారు.ఇవి విషపు చెట్లు అని తెలియక వాటి పడగ నీడలో వ్యాపారస్తులు రోజంతా పండ్లు,కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు.ప్రయాణికులు కూడా వీటి నీడలో సేద తీరుతున్నారు.నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 167వ జాతీయ రహదారిపై డివైడర్ ల మధ్య, రహదారుల పక్కన హారితహరంలో భాగంగా కోనోకార్పస్ చెట్లను దారిపొడవునా కనుచూపు మేర విరివిగా పెంచారు. ఇవి విషపు చెట్లు అని తెలిసినందున సంబంధిత అధికారులు ప్రభుత్వ అనుమతితో వాటిని తొలగించి,ప్రజల ప్రాణాలు రక్షించాలని వ్యాపారస్తులు, ప్రజలు కోరుతున్నారు. కోనోకార్పస్ చెట్లను జాతీయ రహదారుల వెంట తొలగించాలంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై నియోజకవర్గ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి మరి.!

**-కోనోకార్పస్ చెట్లతో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలి..**

డి.అన్నపూర్ణ,జువ్వాలజి ,అధ్యాపకులు,మోడల్ స్కూల్, కళాశాల,నిడమనూరు

కోనోకార్పస్ చెట్టు పువ్వులోని పుప్పొడి కారణంగా మానవాళితోపాటు, పక్షులకు హాని కలిగిస్తూ, భూగర్భ జలాలను హరిస్తూ, చర్మవ్యాధులకు కారణభూత మవుతున్నదని సైంటిస్టులు గుర్తించినందున,వీటిని సంబందిత అధికారులు ప్రభుత్వ అనుమతితో పూర్తిగా తొలగించి ప్రజలకు మేలుచేయాలి. వీటినుంచి మానవాళిని,పశు పక్ష్యాదులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తించాలి.ఈచెట్లను ప్రజలు పెంచుకోకుండా ప్రభుత్వం సరైన అవగాహన కల్పించాలి.ప్రజలు కూడా వీటి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# కన్నుల పండువగా శ్రీ చెన్నకేశవ తిరుకళ్యాణం

**శాస్త్రోక్తంగా అంబరాన్ని అంటిన కళ్యాణ మహోత్సవం**





భూదాన్ పోచంపల్లి, మార్చ్ 27 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని ముక్తపూర్ లోని ప్రసిద్ధ దేవాలయం శ్రీ చెన్నకేషవ అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రోజున ద్వారా తోరణం, ధ్వజకుంభ మంగళ శాసనం, అగ్ని ఆరాధన హవనం, బాలభోగం, నిత్యా పూర్ణాహుతి, బలిహరణ తీర్థ ప్రసాద గోష్టి, రాత్రి కన్నుల పండువగా శ్రీ చెన్నకేషవ తిరుకళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ గ్రామస్తులు ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శాస్త్రోక్తంగా మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి కొంగరి కృష్ణ మాజీ సర్పంచ్ దారెడ్డి మల్లారెడ్డి ఆలయ చైర్మన్ సన్న నర్సింహా యాదవ్ డైరెక్టర్లు గోదాస్ శ్రీశైలం ఉడుగు శ్రీకాంత్ కొండమడుగు శ్రీకాంత్ బందారు వినోద్ రెడ్డి కుతాడి ప్రభాకర్ గోలనుకొండ మమత శ్రీశైలం బద్దం నర్సింహ ఒంటెద్దు శేఖర్ ఆలయ పూజారి తుండ్ల నర్సింహ మూర్తి వివిధ పార్టీల రాజకీయ నాయకులు యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యభిచార గృహాలపై పోలీసుల దాడులు...అదుపులో పదిమంది మహిళలు, ఒక విటుడు...?

**సూత్రదారులకోసం కొనసాగుతున్న విచారణ**

మిర్యాలగూడ, మార్చి 27, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణం వన్ టౌన్ పరిధిలో గుట్టుచప్పుడుకాకుండా నిర్వహిస్తున్న వ్యభిచార గృహాలపై బుధవారం సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడి చేసి పదిమంది మహిళలు, ఒక విటుడ్ని అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. హౌసింగ్ బోర్డ్ కాలనీ అద్దాగా చేసుకొని కొందరు వివిధ ప్రాంతాల నుండి మహిళలను రప్పించి వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించినట్లు తెలిసింది. ఈ వ్యభిచార నిర్వహణ దందాకు సూత్రధారులు ఎవరనే విషయం తెలుసుకునేందుకు లోతుగా విచారణ చేపట్టినట్లు సీఐ తెలిపారు.మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని సీఐ సుధాకర్ తెలిపారు.

## గాయత్రి ఎలక్ట్రికల్ షాప్‌లో అగ్నిప్రమాదం





భూదాన్ పోచంపల్లి, మార్చ్ 27 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని గాయత్రి ఎలక్ట్రానిక్ షాపులో అగ్నిప్రమాదం జరిగిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ప్రోపరేటర్ సీత శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం రాత్రి 9 తర్వాత షాప్ బంద్ చేసి నేను ఇంటికి వెళ్ళగా పదిన్నర గంటలకు పక్కనే ఉన్న చికెన్ షాప్ యజమాని తనకు ఫోన్ చేసి మీ షాప్ లో నుండి మంటలు వస్తున్నాయి చెప్పగా వెంటనే వచ్చి చూసేసరికి షాప్ మొత్తం పూర్తిగా తగలబడుతుంది వెంటనే స్థానికుల సాయంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేశాం. అప్పటికే పూర్తిగా షాప్ తగలబడి పోయింది. ఫైర్ సిబ్బంది పోలీసుల సంఘటన స్థలానికి చేరి పరిశీలించారు. సుమారు ఆరేడు లక్షల నష్టం వాటిల్లే అవకాశం ఉందని అంచనా వేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మోతె మార్చి 27( ప్రజాజ్యోతి): మోతె మండల పరిధిలో గురువారం మామిళ్ళ గూడెం సబ్ స్టేషన్ నందు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ శాంతి ఒక ప్రకటనలో తెలిపారు. బుర్కచర్ల అగ్రికల్చర్ ఫీడర్ ను ఉదయం 9గం - 10:30 గంటల వరకు నిలిపి వేసి రాంపురం తండా గ్రామంలో వీధి లైట్లు వేసి కొన్ని మరమ్మతులు చేయడం జరుగుతుంది. కాబట్టి విద్యుత్ నిలిపివేస్తున్నాము దీనికి వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## సైబర్ నేరాలపై అవగాహన అవసరం - ఎస్సై సైదిరెడ్డి

**అనవసర లింకులు క్లిక్ చేయవద్దు**
**ఓటిపిని ఎవరితో పంచుకోవద్దు**
**సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

చింతలపాలెం మార్చి 27 (ప్రజా జ్యోతి) :- సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని చింతలపాలెం ఎస్సై సైదిరెడ్డి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో బుధవారం సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్ లలో ఓటిపి, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీ లను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు స్పందించకూడదని. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నంబర్ కు డయల్ చేయాలన్నారు. అదే విధంగా ప్రధాన రహదారుల పక్కన వ్యాపార సముదాయాలు నిర్వహించుకునే వారు తమ షాపుల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తప్పనిసరిగా ప్రతి షాపు ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏవైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్సై సైదిరెడ్డి అన్నారు.



## ఎన్నికల కోడ్ నేపథ్యంలో 50 వేల నగదుకు మాత్రమే అనుమతి - ఎస్సై ఈటె సైదులు



గరిడేపల్లి మార్చి 27(ప్రజా జ్యోతి): ఎన్నికల కోడ్ నేపథ్యంలో 50 వేల లోపు నగదును మాత్రమే తీసుకెళ్ళేందుకు అనుమతి ఉంటుందని గరిడేపల్లి ఎస్సై ఈటె సైదులు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకొని వెళ్లవద్దని ప్రజలకు సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే ఆ మొత్తాన్ని సీజ్ చేసి జిల్లా ట్రెజరీలో జమ చేస్తారని అన్నారు. పది లక్షలకు పైగా ఎక్కువ నగదు పట్టుబడితే విడుదల కోసం సంబంధిత ఆదాయపు పన్ను అధికారులకు తెలియపరిచి నగదు విడుదల కోసం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని అన్నారు. అత్యవసరంగా నగదు తీసుకొని వెళ్లే వారు అధికారులకు ఆధారాలుగా నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం,ఏటీఎం చిట్టి, వస్తువులు,ధాన్యం విక్రయ నగదు అయితే సంబంధిత బిల్లు, భూమి విక్రయించిన సొమ్ము అయితే డాక్యుమెంట్లు, వ్యాపారానికి సంబంధించిన నగదు అయితే లావాదేవీల వివరాలు చూపించాల్సి ఉంటుందని అన్నారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి కలెక్టరేట్ జిల్లా గ్రీవెన్స్ కమిటీ కార్యాలయం ఏర్పాటు చేయనైనదని తెలిపారు.

## ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ అధికారుల లక్ష్యం

**జిల్లా ప్రజా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అప్పారావు**






పెన్ పహాడ్ మండలం మార్చి 27(ప్రజా జ్యోతి): ప్రజలకు తాగునీరు అందించటమే ప్రభుత్వ అధికారుల లక్ష్యమని జిల్లా ప్రజా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి. అప్పారావు అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తనిఖీ నిర్వహించారు. సింగారెడ్డి పాలెం, పెన్ పహాడ్, గ్రామపంచాయతీలలో త్రాగునీటి సమస్యను గురించి సంబంధిత కార్యదర్శులను , స్పెషల్ ఆఫీసర్లను వివరణ అడిగి తెలుసుకున్నారు.వేసవిలో ప్రజలకు త్రాగునీటి కొరకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించినారు. అదేవిధంగా మన మండల స్పెషల్ ఆఫీసర్ పి రాములు అనంతారం, పొట్లపాడు,అన్నారం బ్రిడ్జి గ్రామాలలో పర్యటించి తాగునీటి సమస్య రాకుండా చూడాలని సంబంధిత కార్యదర్శులను స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించడం జరిగింది.వీరి వెంట ఎంపీడీవో జన్నగాల వెంకటేశ్వరరావు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్ , ఆయా గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ ఇంచార్జిగా బచ్చలకూరి కృష్ణ ప్రసాద్

గరిడేపల్లి మార్చి 27(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఇంచార్జి గా కల్మల్ చెరువు గ్రామానికి చెందిన బచ్చలకూరి కృష్ణప్రసాద్ ని నియమించినట్లు హుజూర్ నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ గౌడ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ ఇంచార్జి గా బచ్చలకూరి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నా యొక్క నియమకానికి సహకరించిన మండల నాయకులకు,యూత్ కాంగ్రెస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.





# మృతుని కుటుంబాని పరామర్శ

**మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

పెన్ పహాడ్ మండలం మార్చి 28(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ షాబొద్దీన్ కొన్ని రోజుల క్రితం మృతి చెందడంతో బుధవారం వారి ఇంటికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబానికి మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి,పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గజ్జల సైదిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడోసారి భారత ప్రధాని నరేంద్ర మోడీ కావడం ఖాయం

**అడ్డగూడూరు బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు తోట అలివేలు**



అడ్డగూడూరు మార్చి 27 (ప్రజాజ్యోతి): రానున్న పార్లమెంటు ఎన్నికలలో మూడోసారి బిజెపి పార్టీ 370 సీట్లు గెలుచుకొని నరేంద్ర మోడీ మరోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని బిజెపి మహిళ మోర్చా అడ్డగూడూరు మండల అధ్యక్షురాలు తోట అలివేలు అన్నారు రాష్ట్ర మహిళా మోర్చా పిలుపులో భాగంగా చాయ్ పే చర్చ కార్యక్రమం అడ్డగూడూరు మండలం చౌల్ల రామారం గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మోడీ హవ కొనసాగుతుందని మోడీ ద్వారానే దేశం సురక్షితంగా, సుభిక్షంగా ఉంటూ అభివృద్ధి పథంలో నడుస్తుందని రానున్న పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించడం ద్వారా మోడీని ప్రధానిగా చేయడంలో మన వంతు భాగస్వామ్యం అవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మనిషా, జ్యోతి ,ఎల్లమ్మ , అండాలు సుభద్ర తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలి

**ఆర్డీవో శ్రీనివాసరావు**

**నియోజకవర్గ పరిధిలో మూడు చెక్‌పోస్ట్‌ల ఏర్పాటు**



మిర్యాలగూడ, మార్చి 27, (ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమాలని కట్టుదిట్టంగా అమలు చేయాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ జి. శ్రీనివాసరావు అధికారులను కోరారు.బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పలు శాఖల అధికారులు, రాజకీయ పక్షాల నాయకులతో వారాంతపు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్చి 16 తారీకున విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 18 వ తారీకు గెజిట్ నోటిఫికేషన్ వెలువడుతుందని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఏప్రిల్ 25 తో ముగుస్తుందని తెలిపారు. 20వ తారీకు స్ర్కూట్నీ జరుగుతుందని,29వ తారీకు నామినేషన్ల విత్ డ్రాకు చివరి తేదీ అని తెలిపారు. మే 13 వ తారీకు పోలింగ్ నిర్వహిస్తారని, జూన్ 4వ తారీఖు కౌంటింగ్ జరిపి ఫలితాలు వెల్లడిస్తారని, జూన్ ఆరో తారీకు పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగుస్తుందని తెలిపారు.

మూడు చెక్ పోస్టుల ఏర్పాటు :- మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మూడు అదనపు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో శ్రీనివాసరావు తెలిపారు. అద్దంకి -నార్కట్ పల్లి రహదారిపై వేములపల్లి మండలం శెట్టిపాలెం పరిధిలో ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఒకటి, దామరచర్ల మండలం జాన్ పహాడ్ టి జంక్షన్ వద్ద రెడవది, మిర్యాలగూడ మండలం ఆళ్లగడప ఎక్స్ రోడ్డు వద్ద మరొక చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినందున ఎం సి సి నిబంధనలు అమల్లోకి వచ్చాయని ప్రతి ఒక్కరు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. ర్యాలీలు,సమావేశాల ఏర్పాటు కోసం ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలనిఅన్నారు. సువిధ యాప్ ద్వారా దరఖాస్తులు తీసుకోబడతాయని తెలిపారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే సామాన్య ప్రజలు కూడా ఫిర్యాదు చేసేందుకు మండల అధికారి కార్యాలయంలో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని (08689-295001) టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.లేదా సి- విజిల్ యాప్ లో ఫోటోలు, వీడియోల రూపం లో కూడా నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధికారులు, బాధ్యత గల పౌరులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తాహ సిల్దార్లు, పలు శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.




# పంటకు మళ్లీస్తే బాగుండు

**ప్రెషర్ వాల్వ్ వద్ద వృధాగా పోతున్న నీరు**

**చోద్యం చూస్తున్న అధికారులు**

మోతె మార్చి 27 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు సమీపంలో ప్రెషర్ వాల్వ్ వద్ద పాలేరు జలాశయం ప్రధాన పైపు లైన్ కి లికేజీ ఏర్పడి మీరు వృధాగా పారుతుందని ప్రజలు వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామస్తులు తెలిపిన ప్రకారం నీరు లేక పొట్టకు వచ్చిన వరి పొలాలు ఎండి పోవడమే కాకుండా సమస్త జీవ ప్రాణులకి త్రాగేందుకు నీరు దొరకకా మూగజీవులు అల్లాడుతున్న పరిస్థితి తెలిసిందే



వృధాగా పోయే నీటిని ఏది ఏమైనప్పటికీ వ్యవసాయానికి మళ్ళించిన పంటైన చేతికోచ్చేదని ప్రజలు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యను వెంటనే అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# కోదాడలో 65వ జాతీయరహదారిపై అర్ధరాత్రి దారుణం

కోదాడ రూరల్ మార్చి 27 (ప్రజా జ్యోతి): అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి రహదారిపై పడి మృతి . వాహనాలు మృతదేహం పై నుండి వెళ్లడంతో నుజ్జునుజ్జు అయిన శరీర భాగాలు .

# విపత్తుల నివారణపై అవగాహన కలిగి ఉండాలి

**అదనపు కలెక్టర్ బి.ఎస్.లత**




సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 27(ప్రజాజ్యోతి):ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే విపత్తులను ఎదుర్కొనేందుకు తీసు కోవల్సిన చర్యలపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర విపత్తుల సంస్థ,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.విపత్తుల సమయాల్లో ప్రజల ప్రాణ,ఆస్తి రక్షణలో ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ విపత్తుల నివారణ చర్య లపై ప్రతి ఒక్కరికీ అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు.ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ఈనెలాఖరులోగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు యస్.పి నాగేశ్వర రావు,జెడ్పీ సీఈఓ అప్పారావు,డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్,వివిధ శాఖల అధికారులు రాష్ట్ర విప త్తుల మేనేజ్మెంట్ కోఆర్డినేటరు గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# 14వ విడత సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు




నడిగూడెం, మార్చి 27, ప్రజా జ్యోతి: మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఉపాధి హామీ పథకానికి సంబంధించిన “14వ విడత సామాజిక తనిఖీ నిర్వహించినారు. 01-04-2022 నుండి 31-03-2023 వరకు చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 316 పనులకు ఉపాధి హామీ కూలీల గాను 3,8207,420 చెల్లించినట్లు, మెటీరియల్ ఖర్చు,8,89,335 చెల్లింపు చేశారు. మొత్తం 3,90,96,755 చెల్లింపులు జరిగాయి. సామాజిక తనిఖీ కార్యక్రమానికి డిఆర్డిఓ మధుసూదన రాజు, అడిషనల్ డిఆర్డిఓ శిరీష, అంబుడ్స్ మెన్ లచ్చిరామ్ నాయక్, విజిలెన్స్ ఆఫీసర్ ఆశ,లత ఎంపీడీవో ఇమామ్, ఉపాధి సిబ్బంది ఏపీవో శ్రీనివాసరావు, నగేష్, ఈసీ శ్రీనివాస్, సి ఓ లు విజయ్, కృష్ణ, టి రాకేష్, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, సురేష్, ఎఫ్ ఏ లు, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# నాడు కాలువల వెంట నీరు, నేడు రైతుల కంటనీరు

**మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి**



పెన్ పహాడ్ మండలం మార్చి 27(ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండలంలో మారు మూల ప్రాంతంలో ఉన్న గ్రామాలలో కుంటలు చెరువులు బీఆర్ఎస్ ప్రభుత్వంలో కలకలలాడేవని ప్రతి గ్రామము లో పంటలకు నిరంధించామని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాచారం గ్రామపంచాయతీ పరిధిలో రావి చెరువును సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు చెరువుల కుంటల నుండి 9 సంవత్సరముల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు కూడా చెరువులు కుంటలు ఎండిపోలేదని ప్రస్తుత ప్రభుత్వం కావాలని కాళేశ్వరం జలాలు శ్రీరాంసాగర్ కాలువల ద్వారా అందించకుండా రైతులను నష్టపరిచిందని, నాడు గత టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు కాలువ వెంట నీరు అందించి చెరువులు కుంటలు నింపి ఆదుకుంటే, నేటి ప్రభుత్వం నీరు ఇవ్వకుండా రైతులను కన్నీరు పెట్టిస్తుందని ఆయన అన్నారు. రైతులకు నీరు అందిచకపోగా వ్యవసాయ పెట్టుబడి కొరకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని ఇవ్వకుండా రైతులను నష్టపరుస్తుందని ఆయన అన్నారు. ఒట్టిపోయిన రావిచెరువు.ఎండి పోయిన కాలువలు పడాబడ్డ బోర్లు, బావులు. భూగర్భం అడుగంటి పోతే. నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల గోడు కనిపించడం లేదా అని ఆయన ఎద్దేవా చేశారు.

405 కిలోమీటర్ల జల జైత్ర యాత్ర కు బ్రేక్ వేసిన పాలకులు. ఆగిపోయిన కాళేశ్వర జలాలతో.నాలుగేళ్ల తరువాత ఒట్టి పోయిన రావి చెరువు . ఎండిపోయిన పొలాలను చూసి రైతు కంట దూకుతున్న కన్నీటి పరవళ్ళు. వరుసగా నాలుగేళ్లు మండు వేసవిలోనూ మత్తెల్లు దునుకిన రావి చెరువు దుస్థితిని చూసి చెమర్చిన జగదీషుని కండ్లు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు రైతుల గోడు పట్టించుకోవాలని మాజీమంత్రి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, ఎంపిటిసిలు, పిఏసిఎస్ చైర్మన్లు,మాజీ సర్పంచ్ లు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మస్జిద్ కమిటీ గౌరవ అధ్యక్షులు లాయక్ అలీ

భువనగిరి,మార్చ్ 27 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ లో పరిధిలో గల మస్జిద్ ఏ ఖుబా ఫాతిమ, కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని బుధవారం రోజున ప్రారంభించిన మజీద్ కమిటీ గౌరవ అధ్యక్షులు, నాయబ్ తహసీల్దార్ ఎండీ లాయక్ అలీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వేసవి కాలం లో సరైన సమయం లో నీళ్లు దొరకక, ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి ప్రయాణికులకు వాహన దారులకు,బాట సారులకు మంచి,నీరునిఅందించటానికి ఒక దృఢ సంకల్పంతో, చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే వేసవి కాలం,ముగిసే వరకు,చలివేద్రం ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖలీల్,ఉపాధ్య క్షులు ఖలీల్ ఖాన్,మసీద్ పెద్దలు



యూనుస్,అబ్దుల్ రహీమ్, షానూర్,ఆజాం,ఇమామ్ అత్తా ఉల్లాహ్ ఆరిఫ్,అన్వర్ చోటు,ఉబేర్, అఖిల్ చౌదరి తౌఫీఖ్ కరీం,హదిస్,సోను, సోహెల్ రబ్బానీ,మజీద్, బషీర్,అన్వర్, ఇబ్రహీం,బస్తి వాసులు,మైనారిటీ సహోదరులు తదితరులు పాల్గొన్నారు.ఈ చలివేంద్ర కార్యక్రమానికి సహకరించిన, మజీద్ కమిటీ సభ్యులకు మరియు మైనార్టీ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు.




# పోలింగ్ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి,మార్చి 27 (ప్రజా జ్యోతి):సూర్యాపేట,కోదాడ నియోజకవర్గం లోని పోలిం గ్ కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.బుధవారం సూర్యాపేట నియోజకవర్గం లోని చివ్వెంల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఎస్ నెంబర్ 202,203 కలెక్టర్ పరిశీలిం చారు.చివ్వెంల పరిధిలో గల 47 పోలింగ్ స్టేషన్ వివరాలను ఎ ఎం ఎఫ్,బి ఎం ఎఫ్ ల గురించి తాసిల్దార్ సిహెచ్ కృష్ణయ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలలో పనులు జరిగిన తర్వాత కొన్నిచోట్ల కంకర,రాళ్లు అలాగే వదిలి వేస్తున్నారని ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి పని పూర్తయిన వెంటనే తొలగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గం లోని మోతే మండలం నామవరం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పిఎస్ నెంబర్ 37,38 కలెక్టర్ పరిశీలించారు.ప్రతి పోలింగ్ స్టేషన్లో వద్ద ర్యాంపు నిర్మాణం తప్పక ఉండాలని కనీస వసతులు ఏర్పాట్లు తాసిల్దార్లు పరిశీలించాలని ఒటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోతే తాసిల్దార్ కె.సంఘమిత్ర ,ఎంపీడీవో సంతోష్ కుమార్,ఎంపీవోలు హరి సింగ్,గోపి,డిఈ పాండు, ఏఈలు మౌనిక,మణికంఠ,జనార్ధన్,ఆర్ఐ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# వేగుచుక్క భగత్ సింగ్

**పి.వై.ఎల్.జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్**



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 27 (ప్రజాజ్యోతి): సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించి దోపిడిలేని సమాజాన్ని కోరిన వేగుచుక్క భగత్ సింగ్ అని పి.వై.ఎల్.జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. భారత స్వాతంత్ర్య యోధులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా పోచంపల్లి పట్టణంలోని రమాదేవి ఫంక్షన్ హాల్లో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్. పట్టణ కార్యదర్శి పగడాల శివ, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు ఆకుల కృష్ణ, రాచకొండ ఉదయ్, ఆరె ఉదయ్ కిరణ్, సూరిబాబు, సుధాకర్, సతీశ్,నోముల శివకుమార్, నాగరాజు, పగడాల సతీష్, గోవర్ధన్, మహేష్, సతీష్, సాయి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల అంగడి స్థలంలో ఉన్న దుకాణాలను వెంటనే తొలగించాలి

నార్కట్ పల్లి మార్చి 27( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం కేంద్రంలో ఉన్నటువంటి కూరగాయలు అంగడి స్థలంలో అక్రమంగా నిర్మించిన దుకాణాలను వెంటనే తొలగించాలని ఆర్డీవోకు వినతి పత్రములు చేశారు. అందజేసిన వారిలో మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, గూడూరు అంజిరెడ్డి, నడింపల్లి శ్రవణ్ కుమార్, నోముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఫణిగిరి సీతారామచంద్ర స్వామీ రథోత్సవము

నాగారం మార్చి 27 ప్రజా జ్యోతి: నాగారం మండలం పనిగిరి గ్రామంలో బ్రహ్మోత్సవంలో బాగంగా మంగళ వారం రాత్రి ,డప్పు వాయిద్యాలతో , మూడు మోకాల స్వామి వరకు రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వ హించారు. రథోత్సవ సందర్భంగా సీత రాములవార్ల ఆంజ నేయ స్వామిల వేషధారణ, మహిళల కోలాట బృందాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మాదాయ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ (నర్సింహారావు) వైస్ చైర్మన్ కల్లెట్ల పల్లి సోమయ్య,, నాతి వీరమల్లు, రామ్ రెడ్డి, గుమ్మడోజు కార్తీక్, నరసింహ చార్యులు, చంద్రమౌళి, కరుణాకర్ ,ఆచార్యులు మధవాచార్యులు, కురేశం సంతోష్ కుమార్, తదితర భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

కోదాడ టౌన్ మార్చ్ 27 ( ప్రజా జ్యోతి): విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోదాడ పట్టణ ఏఎస్ఐ కేపిచారి అన్నారు. బుధవారం కోదాడలోని త్రివేణి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. అపరిచితమైన వ్యక్తుల తో ఆర్థిక లావాదేవీలు నిర్వహించవద్దన్నారు. ఉద్యోగాలు కల్పిస్తామని మనీ ట్రాన్స్ఫర్ చేయాలని గుర్తింపు లేని వ్యక్తులు సంస్థలు



పెట్టే మెసేజ్లకు స్పందించవద్ద న్నారు. అవసరం కానీ లింకులను ఓపెన్ చేసి మోసాలకు గురికా వద్దన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యాలకు ఎదగాలన్నారు సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే పోలీసులకు సంప్రదించా లన్నారు.

ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్ గౌడ్ ఉన్నారు

# వరిసాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలపై అవగాహన

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 27 (ప్రజాజ్యోతి): మండలంలోని పెద్ద రావులపల్లి గ్రామ క్లస్టర్ రైతు వేదికలో పంటలపై పురుగులు తెగుళ్ల జీవ నియంత్రణ పద్ధతుల విభాగం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ డాక్టర్ ఏ రామకృష్ణ బాబు యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ పోచంపల్లి వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు బుఖ్యా దేవ్ సింగ్ ఆధ్వర్యంలో గిరిజన ఉప ప్రణాళిక క్రింద వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి ఇంద్రియాల, గౌసికొండ మరియు రామలింగంపల్లి గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త ఏ రామకృష్ణ బాబు మాట్లాడుతూ వరి పంటలో ఎక్కువగా ఆశించే కాండం తొలుచు పురుగు అలాగే అగ్గి తెగులు లాంటి వాటికి రైతులు ఇప్పటి ముబ్బడిగా పురుగు మందులు వాడి పెట్టుబడి ఖర్చులు పెంచుకుంటున్నారూ, తద్వారా పురుగులు మందులు తట్టుకునే గుణంతో పాటు పర్యావరణాన్ని కూడా కలుషితం అవుతుంది అన్నారు. అధికమించడానికి సమగ్ర వ్యవసాయ పద్ధతిలో ముఖ్యంగా జీవ నియంత్రణ పద్ధతులను వాడితే పంటలో ఉన్న పురగులు తెగుళ్లను సహజంగా అరికట్టడానికి వీలవుతుందని చెప్పారు. అలాగే ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ రైతులు కాండంతోలుచు పురుగు నివారణకు లింగాకర్షణ




బుట్టలను ఎలా ఉపయోగించాలి తద్వారా ఈ పురుగులను ముందుగానే పసికట్టి అవసరమైనప్పుడు ఎవారించుకోవాలో వివరించారు. ఏ డి ఏ దేవ్ సింగ్ మాట్లాడుతూ ప్రతి రైతు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పెట్టుబడిని తగ్గించి వ్యవసాయ పనులు చేసుకుంటే మంచి ఆదాయంతో పాటు కలుషితం లేని పంటను మంచి దిగుబడిని సాధించి మార్కెట్లో మంచి రేటు పొందచ్చని చెప్పారు. అనంతరం 60 మంది గిరిజన రైతులకు ఉప ప్రణాళిక కింద వరి పంటకు ఒక ఎకరాకు సరిపడే అంటే కాండము తులుచు లింగాకర్షక బుట్టలను, ట్రైకో గ్రామ పరాన్న జీవులను,వేప నూనె, సుడోమోనోస్ ఫ్లోరోసిన్స్, అనే జీవ నియంత్రణ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ అలీ ఖాన్ విస్తరణాధికారులు శిరీష, పవిత్రం, రాజశేఖర్, క్రాంతి మరియు గిరిజన రైతులు పాల్గొన్నారు.



## బీర్ల ఐలయ్యను సన్మానించిన రాజపేట పెరిక కులస్తులు

రాజపేట మార్చి 27 (ప్రజా జ్యోతి): రాజాపేట లోని పెరిక పురగిర క్షత్రియ కులస్తులు బుధవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి ప్రత్యేకంగా మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు.ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు పట్ల వారి సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. అభయాంజనేయ స్వామి ఆలయ సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించినట్లు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు చెప్పారు. రాజపేట మండల క్షత్రియ అధ్యక్షులు సోమసాని రాజమల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ, మంచాల భద్రయ్య, బెడిద కృష్ణ, బిల్ల శ్రీనివాసులు, దాచేపల్లి శ్రీనివాసులు, బెడిద వీరేశం, సోమసాని సురేందర్, సంధుల వెంకటేశం, మేటిశెట్టి సురేందర్, దిడ్డి నర్సింలు, చింతం వేణు, అంకతి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా పరిష్టమైన చర్యలు తీసుకోవాలి

**యాదాద్రి జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులకు ఆదేశాలు జారీ**



భువనగిరి,మార్చ్ 27 (ప్రజాజ్యోతి): బుధవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో ఆర్.డబ్ల్యు ఎస్. ఇంజనీర్లు, డివిజనల్,పంచాయితి అధికారులు,ఎంపిడిఓలు, ఎంపిఓలతో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాపై సమీక్షిస్తూ గ్రామాలలో,త్రాగునీటికిఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా క్షేత్రస్థాయిలో నీటి లభ్యత, సరఫరాలపై పర్యవేక్షిస్తుం డాలని,పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని,నీటి వృధాను అరికట్టాలని,పనిచేయని,చేతి పంపులు,బోరు పంపులను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్,జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి,జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి, ఎం.ఎ.కృష్ణన్, జిల్లా పంచాయితీ అధికారి సునంద, ఆర్. డబ్ల్యు.ఎస్.సూపరిం టెండెంట్ ఇంజనీరు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మీసేవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



నార్కట్ పల్లి మార్చి 27( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం అమ్మనబోలు గ్రామంలో డాక్టర్ రామలింగం హాస్పిటల్ ఎదురుగా ఉన్న మీసేవ కేంద్రాన్ని నకిరేకల్ శాసనసభ్యుల వేముల వీరేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, స్థానిక ఎంపిటిసి కొంపెల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం, మాజీ సర్పంచ్ యాదయ్య మరియు సీనియర్ నాయకులు జక్క మురళి, సురుగు కుమార్ గౌడ్, చిలుకూరు మల్లేష్, మిడిదొడ్డి రాజు, కన్నబోయిన లక్ష్మయ్య, మరియు గిన్నెల ప్రసాద్ చారి, వార్డు మెంబర్లు కాటమయ్య గౌడ్, మీసేవ వివాహకులు షేక్ జహంగీర్, మరియు అంతటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అస్క్ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్, టీఎస్ ఆర్ జేసి ఉచిత శిక్షణ

**విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం అభినంద నీయం.. ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్**



కోదాడ టౌన్ మార్చ్ 27 (ప్రజా జ్యోతి): అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు ఉచితంగా ఇస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. బుధవారం కోదాడలో అస్క్ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్,టీఎస్ ఆర్ జె సి ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి దాస్, ఏఎస్ఐ కొంగ ర వెంకటేశ్వర్లు, పిడమర్తి వెంకటేశ్వర్లు, గంధం బుచ్చారావు, శౌరి వెంకటరత్నం, శ్రీనివాస్, మీసాల వెంకటరమణ, చెకూరు రమేష్ ,భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## గురుకులాల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం..




కొండ మల్లేపల్లి మార్చి 27 ప్రజా జ్యోతి: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 6,7,8, 9వ తరగతిలో మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు అర్హత గల విద్యార్థుల నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్టు కొండమల్లేపల్లి ఎస్సీ గురుకుల పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ రమణమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీ లోపు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు.

## బైకును కారు డి కొట్టడంతో ఒకరు మృతి మరొకరు గాయాల పాలయ్యారు



పెద్దవూర మార్చి 27(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని హైదరాబాద్ ప్రధాన రహదారిపై గోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది ఈ రోడ్డు ప్రమాదంలో గోపి మృతిచెందగా మధుకు గాయాలయ్యాయి పెద్దవూర ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి సాగర్ మండలం బోయగూడెం గ్రామానికి చెందిన వారు గోపి, మధు, బోయ గూడెం నుంచి పీఏ పల్లి మండలం రోళ్లకల్లు గ్రామానికి ఒక ఎంగేజ్మెంట్ కు మోటార్ సైకిల్ టీఎస్ 0-5- ఎఫ్ హెచ్ 9326 పై వెళ్తుండగా పెద్దవూర శివారులో గల కాటన్ మిల్లు వద్దకు వచ్చేసరికి అతివేగంగా వస్తున్న కారు బైకులు ఢీ కొట్టింది దీంతో ఇద్దరూ బైకు నుండి కిందపడి గాయాలయ్యాయి నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గోపి చికిత్స పొందుతూ చనిపోయాడు, మృతుడికి ఇద్దరు కుమార్తెలు, గోపి హాలియాలో వాటర్ బండి పై పని చేస్తారని తెలిసింది మధును మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు.





# తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దు

**ఎన్నికల నియమావళి అమలులో ప్రజలు,మీడియా సహకరించాలి.**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే.**




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 27(ప్రజాజ్యోతి):మే నెలలో నిర్వహించనున్న లో పార్లమెంట్ ఎన్నికల నియమావళి అమలుకు ప్రజలు,మీడియా సహకరించాలని సూర్యాపేట జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే కోరారు.ఎన్నికల నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గూర్చి బుధవారం ఎస్పి కార్యాలయం నందు నిర్వహించి మీడియా ది మీట్ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకు గాను పోలీస్ శాఖ సిద్ధంగా ఉన్నదని చెప్పారు.ఇతర శాఖలతోని కలుపుకొని సమన్వయంతో ముందుకు పోతున్నామని వెల్లడించారు.ఇప్పటివరకు రెండు కోట్ల రూపాయల విలువగల నగదు,బంగారం,వెండి సీజ్ చేశామని,అన్ని రకాలుగా అనుమతులు ఉన్న వాటిని వెంటనే రిలీజ్ చేస్తున్నామని తెలిపారు.అంతేకాకుండా అంతర్ రాష్ట్ర,అంతర్ జిల్లా సరిహద్దుల జిల్లాల అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నియమావళి అమలులో తీసుకోవాల్సిన విషయాలపై చర్చించడం జరిగిందని,చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని,ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి టీములు నిరంతరం నిఘా పెట్టాయని వెల్లడించారు.తప్పుడు సమాచారాన్ని పత్రికలలో,ఎలక్ట్రానిక్ మీడియాలో సోషల్ మీడియాలో,వాట్సాప్ లలో ప్రచారం, ప్రసారం చేయవద్దని కోరినారు.పాత సమాచారాన్ని కొత్తదిగా చూపిస్తూ వ్యక్తులను,వ్యవస్థలను కించపరిచే విధంగా అసభ్య పదజాలంతో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని,సోషల్ మీడియాలో పోస్టులకు గ్రూపు అడ్మిన్ లు జాగ్రత్తలు వహించాలని,వాట్సాప్ లో తప్పుడు సమాచారం ప్రచారం చేస్తే గ్రూప్ అడ్మిన్ లను కూడా బాధ్యులను చేస్తామని చెప్పారు.నిరంతరం మీడియా,సోషల్ మీడియా లపై పోలీసు నిఘా ఉంటుందని,తప్పుడు ప్రచారాలకు,ప్రసారాలకు,వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే క్రిమినల్ చర్యలకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు.జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అధ్యక్షతన మీడియా సెంటర్ కూడా నిర్వహిస్తున్నాం,పెయిడ్ ఆర్టికల్స్ పై కూడా నిఘా పెట్టడం పెట్టామన్నారు.ఏదైనా సమాచారాన్ని ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచురణ,ప్రసారం చేయాల్సిన సందర్భం ఉంటే అందుకు కావలసిన విషయాలపై సంబంధిత అధికారుల నుంచి వివరణ కూడా తీసుకుంటే బాగుంటుందని ఎస్పి సూచించారు.అంతేగాని తప్పుడు సమాచారాన్ని తొందరపడి రిలీజ్ చేసి ఎన్నికల నియమావళికి వ్యతిరేకంగా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఎస్పి సమాధానం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు,ఏ ఆర్ అధనపు ఎస్పి జనర్ధన్ రెడ్డి,సూర్యాపేట డిఎస్పి రవి,కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డిలు,ఆర్ ఐ లు, ఆర్.ఎస్.ఐ లు,మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిని సంరక్షిద్దాం - భూమిని కాపాడుదాం...

**గాంధీజీ లో ప్రపంచ నీటి దినోత్సవం-2024**

**విద్యార్థులచే జల ప్రతిజ్ఞ**

**నీటి ప్రాముఖ్యత విలువలపై అవగాహన**


**ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**



నాంపల్లి,మార్చి,27(ప్రజా జ్యోతి): ప్రపంచంలో అతి ముఖ్యమైన వనరులలో నీటి వనరు ఒకటి. నీటిని సంరక్షిద్దాం - భూమిని కాపాడుదాం ,నీరు మానవ అభివృద్ధికి అవసరమని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం నాంపల్లి మండల పరిధిలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా మరియు నీటి పారుదల మండలి, తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం ప్రపంచ నీటి దినోత్సవం -2024 (శాంతి కోసం నీరు) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నీటి ప్రాముఖ్యత విలువల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ... ఐక్యరాజ్యసమితి 1992లో లో మొదటిసారిగా నీటి దినోత్సవం ప్రారంభించారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం భిన్నమైన థీమ్ తో నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందని అన్నారు. ఈ సంవత్సరం థీమ్ - “శాంతి కోసం నీరు”అని తెలిపారు. నీటిని ఆధా చేయడం అందరి బాధ్యత !మన దైనందిన జీవితంలో చేసే పనులు పళ్ళు తోముకోవడం, స్నానం చేయడం, పాత్రలు శుభ్రం చేయడం లాంటి విషయాల్లో తగినంత మీరు వినియోగించుకోవాలన్నారు. అవసరం లేని సమయంలో నల్ల ఆఫ్ చేయాలి. నల్ల నుంచి చుక్కలు చుక్కలుగా లీకైనా... అలాంటి వాటిని అరికట్టాలి. వాహనాల్ని కడిగేటప్పుడు, తోటల్లో లేదా ఇంట్లో మొక్కలకు నీళ్ళు పోసేటప్పుడు పైపుల ద్వారా కాకుండా ...బకెట్లు, ముగ్గులను ఉపయోగించాలన్నారు. నీటిని వృధా చేయకుండా కొత్తగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి.వాతావరణ మార్పులు, జనాభా పెరుగుదల లాంటి కారణాల వల్ల భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తే అవకాశం ఉంది. అలా నీటి సమస్య రాకుండా ఉండాలంటే మనమంతా ఐక్యం కావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే జల ప్రతిజ్ఞ నిర్వహించారు. నేను నీటి వృధాని అరికట్టడంలో కర్తవ్యాన్ని తప్పక నిర్వహిస్తానని, నీటి పొదుపులో నేను భాగస్వామిని అవుతానని భావితరాల కోసం ,నీటి సంరక్షణ చర్యల కోసం నా వంతు కృషి చేస్తానని, నేనే కాకుండా ఇతరులను కూడా నేటి వృధా అరికట్టడంలో భాగస్వామిని చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు ,ప్రిన్సిపల్ బందనాథం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సుంకిశాల అంగన్వాడి కేంద్రంలో

# పోషణ పక్షోత్సవాలు



నాంపల్లి,మార్చి,27(ప్రజా జ్యోతి):పోషణ పక్షంలో భాగంగా పస్నూర్ సెక్టార్ సుంకిశాల గ్రామం అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా చింతపల్లి ప్రాజెక్టు అధికారిణి లావణ్యకుమారి హాజరైనారు. తల్లులకు పోషకాహారం ఐవైసిఎఫ్ పద్ధతులు చిరుధాన్యాల ప్రాముఖ్యత, ప్లాస్టిక్ నిషేధం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం మరుగుదొడ్లు ఉపయోగించడం మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రాంతీయ వంటలు వివరించారు. బయటి ఆటలు, లోపలి ఆటల వలన సూక్ష్మ కండరాల, స్థూల కండరాల అభివృద్ధి చెందడం మరియు మేధోశక్తి పెరగడం వంటివి అంగన్వాడి స్కూల్ లోనే సాధ్యమవుతాయని వివరించారు. ప్రైవేటు స్కూలుకు దీటుగా నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యను బోధించడం మరియు పౌష్టికహారం అందించడం తల్లులకు అవసరమైన సలహాలు సూచనలు సూచించారు .బిడ్డ యొక్క పోషణ స్థితిని అంచనా వేయడం లోప పోషణకు గురైన పిల్లల తల్లులకు సరియైన పోషణ పద్ధతులు వివరించడం ఆరోగ్య సలహాలు సూచనలు ఇవన్నీ కేవలం అంగన్వాడీలోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ, పస్నూర్ సెక్టార్ అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# తొగర్రాయికి వరించిన వైస్ ఎంపీపీ పదవి

**కోదాడ వైస్ ఎంపీపీ పీఠంపై బీసీ మహిళ**

**కోదాడ వైస్ ఎంపీపీ గా లిక్కి గురవమ్మ**



కోదాడ టౌన్ మార్చి 27 (ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వైస్ ఎంపీపీ ఎన్నిక సమావేశం ఎన్నికల అధికారి కోదాడ ఆర్డిఓ ఆర్ సూర్యనారాయణ నిర్వహించారు. మొత్తం 11 మంది ఎంపీటీసీలు ఉండగా అందులో ఇద్దరు చనిపోగా ముగ్గురు ఎంపిటిసిలు గా ఉన్న కాపుగల్లు1, కూచిపూడి, గుడిబండ ఎంపీటీసీలు హాజరు కాలేదు. మిగతా 6గురు సభ్యులు కాపుగల్లు 2, చిమిర్యాల , నల్లబండ గూడెం, రెడ్ల కుంట, తొగర్రాయి, గణపవరం సభ్యులు హాజరయ్యారు. వైస్.ఎంపీపీ ఎన్నికకు కోరం ఉండడంతో ఎన్నికల నిర్వహించారు కాగా ఆరుగురిలో వైస్ ఎంపీపీగా తొగర్రాయి ఎంపీటీసీ లిక్కి గురవమ్మ ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కోదాడ ఆర్డిఓ ప్రకటించారు. అనంతరం నూతన వైస్ ఎంపీపీ తో ప్రమాణ స్వీకారం చేయించి ఎన్నిక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతన వైస్ ఎంపీపీ ని కూడా కాంగెస్ పార్టీ అధ్యక్షుడు వర ప్రసాద్ రెడ్డి,తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, కోదాడ ఎంపీడీవో రామచంద్రరావు, జడ్పిటిసి మండలపు కృష్ణకుమారి శేషు, తొగర్రాయి దేవాలయ చైర్మన్ అమర్నాయిని వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, ఈర్ల సీతారాంరెడ్డి ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు